**Sakshi, Hyderabad, July 29, 2010**

# నేడు భారతీయ విద్యాభవన్‌లో టీసీఎస్ 'ఐటీ విజ్'

హైదరాబాద్, న్యూస్‌లైన్: టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) గన్‌ఫౌండ్రీలోని భారతీయ విద్యాభవన్‌లో నేడు 'టీసీఎస్ ఐటీ విజ్- 2010'ను నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 12 పట్టణాల్లో రీజినల్ రౌండ్ల ద్వారా ఈ పోటీలను నిర్వహిస్తారు. ఎనిమిది నుంచి 12వ తరగతి(ఇంటర్) విద్యార్థులు ఒక్కో టీమ్‌లో ఇద్దరు చొప్పున ఈ పోటీలో పాల్గొనవచ్చు. ప్రథమ స్థానం పొందినవారికి ల్యాప్‌ట్యాప్‌లను, ద్వితీయ స్థానంలో నిలిచినవారికి నెట్‌బుక్స్‌ను అందజేస్తారు. విజేతలకు డిసెంబరులో జాతీయ చాంపియన్ పోటీలను నిర్వహించినట్లు ఆ కంపెనీ వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్ రీజినల్ హెడ్ వి.రాజన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టీసీఎస్ఐటీడబ్ల్యు.ఐజడ్.కామ్ లేదా 92462 90091 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చు.